మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 138 | 15 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?



- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు.



## మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై 16న చర్చ

బిల్లుపై ఎంపిలకు సమాచారం

న్యూఢిల్లీ,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు ప్రక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.



## వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా

వెల్లడించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో కుంభమేళా నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కుంభమేళా నిర్వహణకు వీలుగా 'దేవ్‌భూమి'ని శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని..పుణ్యస్థలాల్లో ప్రజలు కూడా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలు ప్రతిబింబించేలా కుంభమేళాను పరిశుభ్రంగా, వైభవంగా జరుపుకొందామన్నారు. దేశవ్యాప్తంగా భక్తులు ఆసక్తిగా ఎదురు చూసే మినీ చార్‌ధామ్ యాత్ర కూడా మరికొన్ని నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో భక్తుల రాకతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయన్నారు. దిల్లీ-దెహ్రాదూన్ ఎకనమిక్ కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల వృద్ధిపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన 213 కిలోమీటర్ల హై-స్పీడ్, యాక్సెస్-కంట్రోల్డ్ హైవే దిల్లీ-దెహ్రాదూన్ మధ్య ప్రయాణ సమయాన్ని ఆరు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గిస్తుందన్నారు. కొత్త ప్రాజెక్ట్ వల్ల ఈ ప్రాంత ఆర్థిక స్వరూపం పూర్తిగా మారిపోతుందని.. రోడ్లు, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, విమాన, జలమార్గాలు కలిసి దేశ భవిష్యత్ మార్గాన్ని నిర్దేశిస్తాయన్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్



రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

మిగతా 4లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్



దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు

పలుచోట్ల 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత ఠారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.



## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

పాట్నా,ఏప్రిల్14నేషనలిస్ట్ వాయిస్

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ్ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ్ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ్ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్‌లి తో కలిసి కోర్టు చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగమును తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి.



ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

## - నివాళులర్పించిన పోలీస్ కమిషనర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నేడు వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభ్రాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన డివిజనల్ ఇంజనీర్ ఎస్. లక్ష్మారెడ్డి - 45 మంది విద్యుత్ ఉద్యోగుల రక్తదానం మానవత్వాన్ని చాటుకున్న సిబ్బంది**

**హుజురాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14:**

స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ ఇంజనీర్ (ఊజు) ఎస్. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్:**

ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారని కొనియాడారు. అనగారిన వర్గాల అభ్యున్నతికి, దళితుల అభివృద్ధికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ముఖ్యంగా మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన నిరంతరం పోరాటం చేశారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**ఘనంగా రక్తదాన శిబిరం:**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని విద్యుత్ శాఖ ఉద్యోగులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ (కరీంనగర్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 45 మంది విద్యుత్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు సెక్రటరీ వి. రాధాకృష్ణ రెడ్డి, డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. "రక్తదానం చేయండి - ప్రాణదాతలుగా నిలవండి" అని కోరారు.

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు (ADE) శ్రీనివాస్, రాజేందర్, వివిధ సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు (ఊజు), అకౌంట్ సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అలాగే వివిధ సంఘాల నాయకులు: 1104 యూనియన్: జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తలగంప రాములు, డివిజన్ ప్రెసిడెంట్ మోతే శ్రీనివాస్, కార్యదర్శి శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు రవి, అదనపు కార్యదర్శి అశ్వత్ క్రిష్ణ. రాజ/గూ అసోసియేషన్: జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్న, డివిజన్ నాయకులు లక్ష్మణ్, సంపత్ కుమార్. దీజ అసోసియేషన్: నాయకులు సమ్మయ్య, ఐలేష్.:327 యూనియన్ నాయకులు, TRVKS నాయకులు అమర్, OC అసోసియేషన్ నాయకులు పడగండి రవికుమార్. వీరితో పాటు డివిజన్ పరిధిలోని ఫోర్‌మెన్లు, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మతిస్థిమితం లేక బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**చిట్యాల, ఏప్రిల్ 14 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



చిట్యాల మండలలోని చల్లగరిగ గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది చల్లగరిగ గ్రామానికి చెందిన మ్యాదరి మల్లేష్ భార్య మ్యాదరి పద్మ గత కొంతకాలంగా మతి స్థిమితం సరిగా లేక ఇబ్బంది పడుతోంది. సోమవారం ఉదయం సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన క్రమంలో, ఆమె ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు చుట్టుపక్కల వెతికారు. మంగళవారం ఉదయం గ్రామ శివారులోని ముచినిపర్తి వెళ్లే దారిలో ఉన్న బావిలో పద్మ మృతదేహం తేలి ఉండటం గమనించారు. మృతురాలి భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతురాలికి ఒక కూతురు మరియు కుమారుడు ఉన్నారు. చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనంలో జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు

## అంబేద్కర్ చూపిన బాటలో అధికారులు, ప్రజలకు న్యాయం చేయాలి- ఏలూరి శ్రీనివాసరావు.

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14**

ఖమ్మం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా , గెజిటెడ్ భవన్ నందు అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, చైతన్యానికి నిలువుటద్దం, సామాజిక విప్లవానికి నిలువెత్తు రూపం డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ సామాజిక సమస్యల విష వలయంలో చిక్కుకున్న సమాజాన్ని మేల్కొలిపి, సమానత్వపు వెలుగులను ప్రసాదించిన జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ కేవలం సామాజిక సంస్కర్త మాత్రమే కాదు, అద్భుతమైన ఆర్థికవేత్త కూడా, మనిషి ఎదుర్కొన్న సామాజిక సమస్యల వలన ఆర్థిక అవకాశాలను కూడా దెబ్బతీస్తుందని ఆయన విశ్లేషించారు. భారత రూపాయి సమస్యలపై ఆయన చేసిన పరిశోధనలే నేటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు పునాదులు వేశాయి. 8 గంటల పని దినం, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కనీస వేతనం వంటి హక్కులను కల్పించి, ఆర్థికంగా అణగారిన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో కోట్లాది మంది జీవితాల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిన మహనీయుడు బాబాసాహెబ్. ఆయన కన్న కలలు కన్న 'సమసమాజం' దిశగా అడుగులు వేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆయన చూపించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగులకు నాయకులకు ప్రజాస్వామ్యవాదులకు వచ్చిన అవకాశాలను ప్రజలకు న్యాయాన్ని అందించడంలో ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా ట్రెజర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి రమేష్, కనపర్తి వెంకటేశ్వర్లు, హరీష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, తాజుద్దీన్, మేకల గోపాలకృష్ణ, గుమ్మడి మల్లయ్య, పుష్పరాజ్, జి శంకర్, వెటర్నరీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రమేష్, 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, జిల్లా కార్యదర్శి వినోద్, రాష్ట్ర బాధ్యులు అంతోటి తిరుపతిరావు, మురళీకృష్ణ, క్రిష్ణ కిరీటి, ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సింహాచలం, ఎల్ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, అరుణ జ్యోతి, కోటేశ్వరరావు, ఎస్ బి కే నారాయణ రావు , నాగయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, గోపాలరావు, నాగేశ్వరరావు, అరుణ కుమారి, అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ బాలాజీ, కిషోర్, లైబ్రరీ అసోసియేషన్ బాధ్యులు ఎం ప్రసాద్, ఫణి కుమార్, మోహన్, జిజెఎల్ఏ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, తీగల జిల్లా అధ్యక్షులు భరత్ సతీష్ రెడ్డి, 711 జిల్లా కార్యదర్శి కిషోర్, వినయ్, గ్లాటు జిల్లా అధ్యక్షులు లింగ నాయక్, టి రామారావు, డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రత్నాకర్, కళాశాల విద్య అసోసియేషన్ బాధ్యులు కే కిరణ్ కుమార్, బూరుగు శ్రీనివాస్, డాకూరి బంగారి, వెటర్నరీ డిపార్ట్మెంట్ నాగేశ్వరరావు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అధికారి బాలాజీ, డాక్టర్ బాబు జాన్, తదితర గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.




# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకర్తగా రూపొందించిన రాజ్యాంగశీ దేశానికి దిక్సూచి అయిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి 135 వఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్లోని స్థానిక రేకుర్తి లో గల అంబేద్కర్ విగ్రహా శుద్ధి , పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు చేపట్టారు. అలాగే హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలను వెలిగించారు. ఆయా కార్యక్రమాలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారత దేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగ తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదన్నారు. ముఖ్యంగా ప్రతి దేశానికి దానికి చట్టాలను రూపొందించిన నాయకులు ఉంటారు కానీ ఆ చట్టాలకు ఎవరు అర్హులు అనే భావనకి రూపమిచ్చిన నాయకులు తక్కువ ఉంటారని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అటువంటి నాయకుల్లో ఒకరిని అన్నారు. సాధారణమైన వ్యక్తిగత కష్టాలను ఎదురుకొని అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రధాన రూపకర్త అయ్యారన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ తన జీవితమంతా సమానత్వంతో కూడిన చట్టపరమైన, నైతిక నిర్మాణాన్ని నిర్మించడంలో గడిపారని తెలిపారు. అంబేద్కర్ దర్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బి సాధ్యమైందన్నారు. బాబా సాహెబ్ చూపిన మార్గం లోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఆ దిశలోనేబిసబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వేడుకలు కేవలం ఒక స్మరణ పండుగ మాత్రమే కాదని, ఇది దేశానికి ఒక మైలురాయి లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ సోమిడి వేణు ప్రసాద్ బండ రమణ రెడ్డి ఒంటెల సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి జితేందర్ కర్రె అనిల్ జాడి బాలారెడ్డి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు హుజురాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న సునీత సత్యనారాయణ గౌడ్

**శంషాబాద్. ఏప్రిల్ 14. నేషనలిస్ట్ వాయిస్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . దేశానికి దిశా దశ చూపిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని సునీత సత్యనారాయణ గౌడ్ కొరియాడారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నందు ముదిరాజ్. వార్డు సభ్యులు జిల్లా అంబిక శ్రీనివాస్. కృష్ణవేణి కిషోర్ గౌడ్. కేశంపేట్ నవీన్. కొమగల ఆనంద్. చంద్రకాంత్. బాలకృష్ణ గౌడ్. పరమేశ్వరి పవన్ కుమార్. నిర్మల హనుమంతు. శాంత యాదయ్య. పూర్ణ కుమార్. కే .మల్లేష్. గ్రామ సెక్రటరీ రమేష్, కరోబార్ చక్రదర్. గ్రామ పెద్దలు జిల్లా జగదీష్. శ్రీధర్ గౌడ్. ఎలుగని రంజిత్ గౌడ్. బొద్దం కపిల్ దేవ్. బొర్రా శేఖర్. బద్దం శ్రీశైలం యాదవ్. సయ్యద్ గౌస్ పాషా,డి.నర్సింహా, ఉమామహేశ్వర్. ఎర్ర వెంకటేష్. ఎర్ర శ్రీనివాస్ నాగం గిరి. ఢిల్లీ శివ. జిల్లా మోహన్ సాయి. బొర్ర శేఖర్, బొద్దం శ్రీకాంత్,బొర్ర ప్రవీణ్, లల్లు యాదవ్ కమ్మ సాయి, ఏ . యాదయ్య,జి.వెంకటేష్, శ్రీనివాస్,రమేష్,ఎర్ర ప్రశాంత్, కార్తీక్,అఖిల్ ,ఆవుల అరవింద్,ఎర్ర పరశురామ్,కొమ్మగాళ్ళ శ్రీకాంత్,ఎర్ర రఘు, ముట్పురి స్వామి, ఎర్ర మహేందర్ తదితరులు

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

- గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు
- ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి

**అమరావతి,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు
- జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి

**అమరావతి,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ?. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత

- ఐదురుగు మహిళల అరెస్ట్

**నంద్యాల,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ . శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ధ మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. పట్టుబడినవారు ఆత్మకూరు నుండి మద్యం తెచ్చుకొని శ్రీశైలంలో అమ్ముతున్నట్లు తెలిపారు. ఆత్మకూరు నుండి (4) ఆదిలక్ష్మి, అశ్విని, హేమలత, మంగమ్మ, సుశీలమ్మ దోర్నాల నుండి ఒక మహిళ ఉన్నారని తెలిపారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

**ఖమ్మం,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం



కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సమానహక్కులు కల్పించిన ఘనత బాబా సాహెబ్‌దే

- జయంతి సభలో బిఆర్ఎస్ నేత పద్మాదేవేందర్

**మెదక్,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు

- పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది.

# మహిళా బిల్లు, డి లిమిటేషన్‌పై 16న చర్చ బిల్లుపై ఎంపిలకు సమాచారం

**న్యూఢిల్లీ,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు ప్రక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ప్రతి వాహన దారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యా చరణ లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడుపతామేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదం తో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడంతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451 గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవి కుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

## ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి

## అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

**విజయవాడ,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.



# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

## - తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం

## - భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు





**అమరావతి,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్వా క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళు న్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

## - డా.. బి ఆర్ అంబేద్కర్

## - టియంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సందేల రాజు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణం, గ్రామంలో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సందేల రాజు హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సందెల రాజు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం చిర స్మరణీయమని తెలిపారు. "విద్యే శక్తి" అనే ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు. సమాజంలో ప్రతి వర్గానికి సమాన హక్కులు కల్పించడం లో అంబేద్కర్ పాత్ర అపారమని కొనియాడారు. ఈ వేడుకల ద్వారా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

## - అప్రమత్తంగా ఉండాలని

## సీతక్క హెచ్చరిక

**హైదరాబాద్,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నారీశక్తికి మద్దతు ఇవ్వండి

## - పార్టీ అధ్యక్షులకు సిఎం చంద్రబాబు లేఖ

**అమరావతి,ఏప్రిల్14 (నేషనలిస్ట్ వాయిస్)**

మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు కోరుతూ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు తదితర నాయకులకు ముఖ్యమంత్రి లేఖలు పంపారు. మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# పాత్రికేయ కుటుంబాలకు అండగా జర్నలిస్టుల సంఘం

**శేఖర్ కుటుంబానికి రూ.41వేలు, మధుకర్ కుటుంబానికి రూ.10వేలు సహాయం**

**ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్**

కరీంనగర్ ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్)

ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ పాత్రికేయుడు సంబోజి శేఖర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం చొప్పదండి పట్టణంలో శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, యూనియన్ తరఫున రూ.10వేలు, జిల్లా పాత్రికేయుల నుంచి సేకరించిన రూ.31వేలు కలిపి మొత్తం రూ.41వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శేఖర్ గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగానికి సేవలందించారని, ఆయన మృతి జర్నలిజానికి తీరని లోటని అన్నారు. టియూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యునిగా సంఘానికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. శేఖర్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని పేర్కొంటూ, తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా రూ.1 లక్ష సహాయం, నెలకు రూ.3వేల చొప్పున ఐదేళ్లపాటు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, కరీంనగర్‌కు చెందిన ఫ్రీలాన్స్ పాత్రికేయుడు తుమోజు మధుకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని కూడా యూనియన్ నాయకులు పరామర్శించారు. యూనియన్ తరఫున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మధుకర్ కుటుంబానికి కూడా మీడియా



అకాడమీ ద్వారా ఆర్థిక సహాయం, నెలవారీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు గాండ్ల సంపత్, పాత్రికేయులు బొడిగె వెంకటేష్, కందుల స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి : నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :

జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను ఉపయోగించుకొని వ్యక్తిగతంగా ఎదిగి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని కోరారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని, మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరిని కోరారు. అంతకుముందు అంబేద్కర్ జీవిత చరిత్ర మహనీయుల గొప్పతనం గురించి వివిధ కుల సంఘాల ప్రతినిధులు ఉపన్యసించారు. 'కళాజాత' కళాకారుల బృందం చే అంబేద్కర్ మహనీయుని గొప్పతనం గురించి పాటలు పాడి అందరిని అలరించారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, డీఎఫ్ఓ సురేష్, డిపిఆర్ఓ నరేష్, జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు**

**జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి**

అమరావతి,ఏప్రిల్14(నేషనలిస్ట్ వాయిస్):

పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ?. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

జగిత్యాల ప్రతినిధి: నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :



ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, తెలంగాణ వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్, కోరుకంటి రాము పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పెద్ద సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...**

అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా , మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం, సమానత్వం, రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర, విద్యా, కార్మిక హక్కుల కోసం చేసిన చట్టాలు ఆ మహనీయున్ని భారతదేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మి నారాయణ, ఆరె శంకర్, కౌన్సిలర్ కోరుకశీటి రాము , గంధం సుధాకర్, పాపన్న శ్రీనివాస్, పిండేరు శ్రావణ్, వెన్న మహేష్, బందెల మల్లయ్య, హృషికేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించిన మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి: నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :

సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావిగా భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం అందించిన గొప్ప మహనీయుడని, రాజ్యాంగంలో కీలక పాత్ర పోషించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ, భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తియని అభివర్ణించారు. భారతీయ సమాజంలో దళితులు, పేదలు, మహిళలకు సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తియని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, సైదులు, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుడుంబాను విక్రయిస్తే చర్యలు తప్పవు

**పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్**

పెగడపల్లి (ధర్మపురి) : నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :



గుడుంబాను చర్యలు తప్పవని పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ హెచ్చరించారు. జగిత్యాల జిల్లా తగడపల్లి మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఒక వ్యక్తి గుడుంబా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి వ్యక్తి ఇంటి వద్ద తనిఖీ చేయగా, అతని వద్ద ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా దొరికిందని, గుడుంబాను సీజ్ చేసి, గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

# పన్నూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ...!

**కమాన్ పూర్ ఆంధ్రప్రభ ఏప్రిల్ 14.**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ చిందం మహేష్ గారి ఆధ్వర్యం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతినీ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి ఎం. సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, కుంట విజయ్ కుమార్, మొతుకూరి స్వప్న, నూర్జహాన్, నాగుల రమాదేవి, గౌడ వైష్ణవి, కలువల రఘుపతి, ఈ పంచాయతీ ఆపరేటర్ బోడ వెంకటేష్,గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :14**

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు, ప్రముఖ సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త మరియు స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రి అని పేర్కొన్నారు. దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, అంటరానితన నిర్మూలనకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. 1990లో ఆయనకు భారత అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మరణానంతరం ప్రదానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు.సంఘం అధ్యక్షుడు జి. భూషణ్ రావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో సమానత్వం సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మధుసూదనరావు, వృక్షమిత్ర లయన్ డా. గోళ్ళ భూపతిరావు, ఉపాధ్యక్షులు అనసూయ, రామచందర్ రావు, హనుమంతరావు, తులసీదాస్, శేఖర్, భిక్షం రెడ్డి, పాపయ్య, శ్రీనివాస్ రావు, ఆదినారాయణ, ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలు.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14.**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారతరత్న అని సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ అన్నారు.డా. బీఆర్. అంబెడ్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, వార్డ్ మెంబెర్స్ మాటేటి ఐశ్వర్య, కొలిపాక వెంకన్న, గ్రామ పంచాయతీ సెక్రటరీ జెంజర్ల అమల,ఆశ వర్కర్ శ్రీలత, అంగన్వాడి టీచర్, ఐకేపీ ఇంచార్జి కవిత గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాలొగొన్నారు.



# ఘనంగా బాబా సాహెబ్ బి. ఆర్ అంబెడ్కర్ 135వ జయంతి వేడుకలు

**ఏప్రిల్ 14 నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల,: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏర్గట్ల మండలంలో ఘనంగా నిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేవలం పూలమాలలు అర్పించడం వరకు మాత్రమే పరిమితం కాకుండా, ఆయన ఆశయాలను ప్రజల్లో చాటే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గ్రామ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించడంతో పాటు, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. తొర్తి గ్రామంలో ప్రారంభమైన ర్యాలీ బట్టపూర్, తడపాకల్, తల్లా రాంపూర్ మీదుగా గుమ్మిర్యాల, దొంచందా గ్రామాల గుండా కొనసాగి ఏర్గట్లలో ముగిసింది.

మండల కేంద్రంలో నిర్వహించిన ముగింపు సభలో పలువురు నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. "సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఇంకా కొనసాగాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలంటే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోటగిరి రామగౌడ్, కో కన్వీనర్ దిబ్బ సుదర్శన్, బీసీ ఎస్.సి ఎస్.టీ మైనారిటీ మండల అధ్యక్షుడు జుంగల గణేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్ రక్షక్, జిల్లా నాయకుడు పడిగెల శోభన్, ప్రధాన కార్యదర్శి సంగెపు ఆనంద్, ఉపాధ్యక్షుడు సునీల్, మాజీ అధ్యక్షుడు గన్నారపు రాజేశ్వర్, భట్టాపూర్ ఉప సర్పంచ్ దయానంద్, బీసీ నాయకులు రామన్న, నలిన్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అంబేద్కర్ సంఘం పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు

**ఏప్రిల్ 14 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తాళ్ల రాంపూర్ గ్రామంలో పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా సాగాయి. పంచశీల జెండా, నీలి జెండాలను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, స్వాభిమానమే ఆయన బాట అని నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, యువత, దళిత సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో జయంతి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడి విజయవంతమయ్యాయి.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతి సందర్భంగా బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోంది రమణ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆయనకు నా వినమ్ర నివాళులు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ ఆయన చూపించిన మార్గం మనకు స్ఫూర్తి, ఆయన ఆలోచనలు మనకు మార్గదర్శకం. సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన కలలు కన్న భారతదేశాన్ని నిర్మించడం మనందరి బాధ్యత. ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని మనం సంకల్పిద్దమని ఆయన అన్నారు.





# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు...

హైదరాబాదులోని అంబెడ్కర్ 135 వ జయంతి సందర్బంగా ట్యాంక్ బండ్ రోడ్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నెలకొల్పిన 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహం వద్ద అయన చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళి అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..
## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14..**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ మహమ్మద్ అయాజ్,మున్సిపల్ కౌన్సిలర్లు రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని వారు అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పొందుపర్చిన రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరిరక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలని రాజ్యాంగం రచించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి జావిద్ ఏ ఈ వికాస్, డిపిబిఓ దీపిక, జేఏవో రాజశేఖర్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు..






# సంపాదకీయం

## యుద్ధోన్మాద మత్తు దిగితేనే... ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల

రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# నేడు ప్రపంచ కళా దినోత్సవం




ప్రపంచ కళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించింది. గ్వాడలజరాలో జరిగిన ప్రపంచ కళల అసోసియేషన్ యొక్క 17వ సమావేశంలో ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతిపాదన పంపడంతోపాటూ 2012లో మొదటిసారిగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. టర్కీ దేశపు బెడ్రీ బయకమ్ ఈ ప్రతిపాదనకు సహాయం అందించగా, రోసా మరియా బురిల్లో వెలస్కో (మెక్సికో), అన్నే పుర్నీ (ఫ్రాన్స్), లియు డావీ (చైనా), క్రిస్టోస్ సైమోనైడ్స్ (సైప్రస్), అండర్స్ లిడెన్ (స్వీడన్), కాన్ ఐరీ (జపాన్), పావెల్ క్రాల్ (స్లొవేకియా), దేవ్ చౌరామున్ (మారిషస్), హిల్డే రాంగ్స్కోగ్ (నార్వే) తదితరులు సంతకాలు చేశారు. దాంతో ఈ ప్రతిపాదన ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

ఇటలీకి చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవం నిర్ణయించబడింది. కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచాడు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

**గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు**

**ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి**

**అమరావతి,ఏప్రిల్14(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారథి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**పెగడపల్లి (ధర్మపురి) : నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని వెంగళాయి పేట గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొని అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై గ్రామస్తులు, యువతతో ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై ఎస్ఐ పలు సూచనలు చేశారు.



# ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(నేషనలిస్ట్ వాయిస్,):**

మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్టంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 స్థానాలకు పెంచే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ముందునుంచి తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలు నిరసిస్తున్నాయి. దక్షిణాదిపై కుట్రగా అభివర్ణిస్తున్నాయి.

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

**ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి**

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి**

**విజయవాడ,ఏప్రిల్14(నేషనలిస్ట్ వాయిస్,):**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.



# ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే నా లక్ష్యం.






అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం.

ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటాను.

మొత్తం 28,కళ్యాణ లక్ష్మి ఢ షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్.

**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని :**

రామగుండం నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం అని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం నాడు ఎమ్మెల్యే కి క్యాంపు కార్యాలయంలో అంతర్గం మండలం చెందిన 26, కళ్యాణ లక్ష్మి..2,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్.

**ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా చేయడమే నా లక్ష్యం.**

అంతర్గం మండలంలో రెండు కోట్లతో, పాలకుర్తి మండలం లో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తాం.

ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు.

రామగుండంలో 1ఌ800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నాం అదేవిధంగా సింగరేణి 25 కోట్లతో నిధులతో సింగర్ అనే క్వార్టర్స్ ఏరియాలో రూట్స్ మరియు డ్రైనేజి వేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తాను.

ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా తూప్రాన్‌లో

## - 4వ దశ' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**తూప్రాన్, ఏప్రిల్ 14. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

4వ దశ' కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తూప్రాన్ పట్టణంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణ చర్యలు, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా హాజరైన వారందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించబడింది. ప్రజలు అప్రమత్తంగా వాహనాలు నడిపిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని పోలీస్ అధికారులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు సహకారం అందించాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.






# అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ.

## - గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్‌లో ఘనంగా నిర్వహణ.





**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు ఢ వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న 'అరైవ్ ఢ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిం చారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. “నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రోడ్డు వినియో గదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను” అని ప్రమాణం చేశారు.ఈ కార్య క్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్ర తినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్త్యాల లో అంబేద్కర్ జయంతి వేడుకలు.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14.**

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వ ర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది లావణ్య మాట్లాడుతూ భారత దేశంలో అట్టడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి దేశ ప్రజలందరికీ రక్షణ కవచం లాగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ గారు అని లావణ్య అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రెసిడెంట్ కన్నం ప్రవీణ్ కుమార్ వార్డ్ మెంబర్ కనకధారా రాము నాగరాజు మాజీ అంబేద్కర్ ప్రెసిడెంట్ ఎనగందుల తిరుపతి ఎల్లయ్య రాజీవ్ పాల్గొన్నారు.



# డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

## జి.యం.లు

**కమాన్ పూర్ రామగిరి (నేషనలిస్ట్ వాయిస్)**

**ఏప్రిల్**





డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ-3 ఢ ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముందు గల ప్రాంగణం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు రామ గుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడని అన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ఎస్టోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్.టి.లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్, భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, అధికారులు ఐలయ్య, చంద్ర శేఖర్, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్.

**పెగడపల్లి (ధర్మపురి) : నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 14 :**

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్ యువకుల వాహనాలను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పెగడపల్లి ఎస్ఐ ఈ. కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు. మైనర్ యువకుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.



# బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలి

### -కార్పొరేటర్ మునిగడప పద్మ

### -16వ డివిజన్లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**

కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. హిందువులకి భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ గ్రంధాలు ఎలాగో భారతీయులందరికీ భారత రాజ్యాంగం ఒక గ్రంథము లాంటిదని ఈ గ్రంథాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అందరివాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. చట్టానికి లోబడి పని చేసేటట్లుగా పౌరులందర్నీ ఒక క్రమశిక్షణ మార్గంలో భారత రాజ్యాంగం నడిపిస్తుందని ఆమె అన్నారు. ఎక్కడైతే అవమానాలను ఎదుర్కొన్నారో అదే దేశంలో ప్రజలు ఆయన్ని నేటికీ కీర్తించటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని 16 వ డివిజన్ పౌరులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పౌర నాయకులు సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సరోజ, నీలవేణి, షహనాజ్ బేగం, హాజరయ్య ఈశ్వరయ్య, దుర్గయ్య, తోగరు నరేందర్, సత్యనారాయణ, జుత్తుక దిలీప్, శనిగరపు నరేష్, పి ఎస్ ఎన్ మూర్తి, బట్టు శ్రీనివాస్, ఆల్లగొండ గోపి,రామ్ రాకేష్, వాసం బాబు, తిట్ల దివాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి-జిల్లా కలెక్టర్ అంకిత్

### -సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం-ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**

అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. విద్య ఆర్థిక నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని "ఒక వ్యక్తి -- ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం...**

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. విభిన్న కులాలు మతాలు భాషలు సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల స్టేట్ ర్యాంకర్ ను అభినందించిన కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన ఈ.సాత్విక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్టేట్ ర్యాంకు సాధించటం విద్యార్థులందరికీ ఆదర్శం. సాధారణ మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయిన ఈ.సంతోష్ బాబు కుమార్తె ఇంతటి ఘనతను సాధించటంతో పాటు గురుకులంలో ఇంటర్ విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించి నందుకు జిల్లా కలెక్టర్ సాత్వికను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాత్విక ఇంటర్ బైపీసీలో 1000కి 991 మార్కులు సాధించడం హర్ష నియమన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యున్నతమైన ప్రతిభగల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారనటానికి నిదర్శనం సాత్వికేనని ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివించే వారికి దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు సైతం ఎవరికి తీసిపోరని నిరూపించిందన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుకున్న లక్ష్యాన్ని చేరేలా సాత్వికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సాత్విక తండ్రి సంతోష్ బాబు సామాజిక సేవకుడిగా అందరికీ సుపరిచితుడైన ప్రాణదార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ బాబు జిల్లా కలెక్టర్ అంకిత్ కు పూల మొక్క ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ బాబుతో పాటు సాత్విక మేనమామ యన్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా దళిత సేవారత్న అవార్డు ప్రధానం

### తూప్రాన్ మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కు అరుదైన గౌరవం

### సీనియర్ నాయకులు సామల అశోక్ సర్గల నరసింహులు.. లకు ఘన సన్మానం

**తూప్రాన్, ఏప్రిల్, 14. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహించిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా తూప్రాన్ మాజీ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కు దళిత సేవ రత్న అవార్డును ప్రధానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తూప్రాన్ మండల ప్రజలకు మున్సిపల్ ప్రజలకు సేవలందించిన మామిడి వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది.. మరియు జిల్లా నాయకులు సామల అశోక్ కుమార్, సర్గల నరసింహులు వీరికి కూడా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ గారు సేవ రత్న అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు అనంతరం వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవ చేసే దళిత నాయకులను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.







# రామచంద్ర కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**

రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం సామాజిక న్యాయం విద్యా ప్రాముఖ్యతను ప్రోత్సహించిన మహానీయుడని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమైనది. ప్రతి విద్యార్థి అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**తూప్రాన్, ఏప్రిల్,14. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం మరియు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అంబేద్కర్ సంఘం నాయకులు, పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సమాజంలో అంటరానితనాన్ని, అస్పృశత ను రూపుమాపిన మహనీయుడని ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పల్లెపాటి స్వామి,పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు, ఐకెపి వివోఏ, ఆశా వర్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :14**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మణుగూరులో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మణుగూరు గ్రామ నివాసి, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కర్నే రవి మాట్లాడుతూ--- అణగారిన వర్గాల కోసం అవమానాలను ఎదుర్కొంటూ, అంటరానితనానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కుల నిర్మూలన కోసం, సమాన హక్కుల కోసం అక్షర జ్ఞానాన్ని ఆయుధంగా మార్చుకున్న మహానుభావుడు అని కొనియాడారు."తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి అంబేద్కర్" అని ఆయన పేర్కొన్నారు. స్వేచ్ఛా భావాల విలువను చాటి చెప్పిన అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటం మధ్యలో కులవ్యవస్థలో నలిగిన పీడిత ప్రజలకు ధృవతారగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గం సమానత్వ సమాజ నిర్మాణానికి దారితీసిందని వివరించారు.న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడిగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా సామాజిక న్యాయం సాధించేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని సింగరేణి డైరెక్టర్లు తిరుమలరావు, వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరక్టర్(ఈ అండ్ఎం)ఎం. తిరుమలరావు, డైరక్టర్(పి అండ్ పి)కే. వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి మహాజ్ఞాని బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయాలను పాటిస్తూ మన ముందు తరాలకు కూడా ఆయన ఆశయాలను తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షతకు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదే విధంగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మార్గనిర్దేశంలో మనం నూతన బొగ్గు గనులను ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ఐక్యంగా పని చేస్తూ సంస్థకి 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని కోరారు. పూర్తిస్థాయి పని గంటలు సద్వినియోగం చేసుకోని యంత్రాలను పూర్తి సమయం వినియోగిస్తే 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రతి కార్మికుడు అధికారి "ఇది నా కంపెనీ దీన్ని నేను కాపాడుకోవాలి" అనే పట్టుదలతో ఆలోచనతో ముందుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించచడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే. కమలాకర్, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే. హాతిరామ్, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి. నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి. కృష్ణ మూర్తి, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి. శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, సివిల్ సెక్యూరిటీ ఇతర అధికారులు ఎస్సి ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం సింగరేణి ఏరియా ఆధ్వర్యంలో రుద్రంపూర్ మార్కెట్ నందు మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం సాధనలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. సమానత్వం విద్య హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యతో ముందుకు సాగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ఐదుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షాలెం రాజుతో పాటు ఎస్ ఓ టు జిఎం అండ్ కన్వీనర్ఎం. వెంకటేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, అడిషనల్ మేనేజర్ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం నాయకులు బి. అనంత రామయ్య,పీవికే-5 మేనేజర్ శ్యామ్ ప్రసాద్,కలవల చంద్రశేఖర్, భుక్య రామదాస్,అజ్మీరా శ్రీనివాస్, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఎండి. రజాక్,ఏ. ఉపేందర్ బాబు, అంతోటి నాగేశ్వరరావు,సిహెచ్ నాగరాజు, బి. వెంకట స్వామి,బి. సాయి పవన్, సాకినాల సమ్మయ్య, పొనగంటి అంకూష్ తో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు కార్మికులు సంఘ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం

## -ఆర్టీసీ బస్టాండ్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ

## -మన్నె భానుప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

**తూప్రాన్, ఏప్రిల్ 14. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**









భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నె భాను ప్రసాద్ లు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు మన్నె భాను ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొడ్డు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొడభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొడబోయిన ఎల్లం లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలోఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొడ్డు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొడభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొడబోయిన ఎల్లం తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుని ఆశయాల సాధనకై పునరంకితమవుదాం

**చేగుంట,ఏప్రిల్,14. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పోతాన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కవ్వం మాధవరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందాలని ఆయన సేవలు నేటి సమాజంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు మహ్మద్ అలీ, జాతీయ వినియోగదారుల ఫోరం కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ గూళ్ల సిద్ధిరాములు, వార్డు సభ్యులు గుడికందుల సౌందర్య బాగులు, అరికెల లావణ్య రవి, లింగ శ్రీనివాస్, ఆరిఫ్, అంగన్వాడి టీచర్లు సిద్ధమ్మ లలిత సీఏ షబానా, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, కసాన్ పల్లి మాజీ సర్పంచ్ గాదె స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలిజ భూమలింగం, గుళ్ల శేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుడికందుల బాగులు, అంబేద్కర్ సంఘం నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ శ్రీకాంత్, గుర్రం యాదగిరి, స్వామి,వెంకటి, జోడు లక్ష్మణ్, బాలసాయి నరసింహులు, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.






# 20 ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది.






# సన్ రైజర్స్‌కు మరో భువీ దొరికేశాడు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సోమవారం అద్భుతం చోటు చేసుకుంది. ఐపీఎల్ మొదలై ఇప్పటికే 18 ఏళ్లు పూర్తయ్యింది. ప్రస్తుతం 19వ సంవత్సరం నడుస్తుంది. ఈ 19 ఏళ్లలో ఇప్పటి వరకు నమోదు కానీ ఒక అద్భుతం సోమవారం జరిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరులో సన్ రైజర్స్ హైదరాబాద్ యువ పేసర్ ఈ ఘనతను సాధించాడు. ఒకప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు బౌలింగ్ టీమ్ అనే పేరు ఉండేది. తక్కువ స్కోర్లను కూడా డిఫెండ్ చేసుకునే నైపుణ్యం ఉండేది. అయితే గత నాలుగైదేళ్ల కాలంలో పరిస్థితులు మారిపోయాయి. ఈ ఐపీఎల్ ఆరంభానికి ముందు వరకు కూడా లీగ్‌లో అత్యంత బలహీనమైన బౌలింగ్ ఏదంటే ప్రతి ఒక్కరు సన్ రైజర్స్ హైదరాబాద్ అని చెప్పారు. అందుకు తగ్గట్లే తొలి 4 మ్యాచ్‌ల్లోనూ సన్ రైజర్స్ ఆటతీరు కనిపించింది. తొలి 4 మ్యాచ్‌ల్లో 3 సార్లు సన్ రైజర్స్ హైదరాబాద్ 200కు పైగా పరుగులు చేసింది. అయితే కేవలం ఒక్కసారి మాత్రమే డిఫెండ్ చేసుకోగలిగింది. మిగిలిన 2 సార్లు ఓడింది. దాంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 250 కొట్టినా గెలవదనే ప్రచారం మొదలైంది. అయితే రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన పోరుతో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌కు కొత్త ఊపు వచ్చింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరు ద్వారా సన్ రైజర్స్ తరఫున ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు అరంగేట్రం చేశారు. ఈ ఇద్దరిని కూడా గతేడాది జరిగిన మినీ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఈ ఇద్దరు కూడా తమ డెబ్యూ మ్యాచ్‌లో డ్రీమ్ స్పల్ వేశారు. ప్రఫుల్ హింగే అయితే తొలి ఓవర్లోనే 3 వికెట్లు తీశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో 3 వికెట్లు పడటం ఇదే తొలిసారి. ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.మొన్నటి వరకు వీక్ అనుకున్న పేస్ బౌలింగ్.. ఇప్పుడు బలంగా కనిపిస్తుంది. రాజస్తాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ పేసర్ల బౌలింగ్‌ను చూశాకా.. అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇప్పుడు రండి రా చూస్కుందాం అంటూ సోషల్ మీడియాలో ఇతర జట్ల ఫ్యాన్స్‌కు సవాల్ విసురుతున్నారు.

# డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్న అభిషేక్ శర్మ

పంజాబ్ లయన్.. అభిషేక్ శర్మ అంటేనే మైదానంలో సిక్సర్ల వర్షం గుర్తుకు వస్తుంది. క్రీజులోకి వచ్చాడంటే చాలు.. బౌలర్ ఎవరైనా లెక్కచేయకుండా బంతిని బౌండరీ అవతలకు పంపించడమే లక్ష్యంగా విరుచుకుపడాడు. 2024 ఐపీఎల్‌లో చెలరేగిపోయిన ఈ యువ సంచలనం.. తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులను వణికించాడు. స్ట్రైక్ రేట్‌లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ.. టీమ్ ఇండియాకు భవిష్యత్ స్టార్‌గా ఎదిగాడు. కానీ ఇప్పుడు ఏమైంది.. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్నాడు. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో 16వ సారి డక్ అయ్యాడు. క్రికెట్లో.. గోల్డెన్ డక్ అంటే ఏ బ్యాటర్ కైనా ఓ పీడకల అనే చెప్పాలి. కానీ సన్ రైజర్స్ యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మకు మాత్రం ఇది కామన్ అయిపోయింది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి బంతికే భారీ షాట్ కు ప్రయత్నించి బౌండరీ దగ్గర రవి బిష్ణోయ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో ఐపీఎల్ కెరీర్ లో తన తొలి గోల్డెన్ డక్ ను ఖాతాలో వేసుకున్నాడు. అభిషేక్ శర్మకు, సున్నాకు మధ్య ఉన్న బంధం ఈ ఏడాదితో మరింత గట్టిపడింది. పరుగుల వరద పారిస్తాడన ుకుంటే.. డకౌట్ల సునామీని సృష్టిస్తు న్నాడు. కేవలం 18 ఇన్నింగ్స్‌ల్లోనే 7 సార్లు ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక సార్లు డకౌట్ అయిన భారతీయుడిగా రోహిత్ శర్మ (6) సంజు శామ్సన్ (6) రికార్డులను బద్దలు కొట్టాడు అభిషేక్. 2026లో అభిషేక్ డక్ యాత్ర: న్యూజిలాండ్ సిరీస్ లో 2 సార్లు, టీ 20 ప్రపంచ కప్ లో 3 సార్లు.. అందులో హ్యాట్రిక్ డకౌట్లు కూడా ఉన్నాయి.. ఐపీఎల్ 2026 సన్ రైజర్స్ హైదరాబాద్ పై ఒకసారి.. ఇప్పుడు రాజస్థాన్ పై మరోసారి సాగింది. అయితే అభిషేక్ బ్యాటింగ్ శైలి ఒక గ్యాంబ్లింగ్ లాంటిది. క్రీజులోకి రావడం.





# 19ఏళ్ల ఐపీఎల్? హిస్టరీలో చరిత్ర సృష్టించిన ప్రఫుల్

అరంగేట్ర యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ అద్భుత ప్రదర్శనతో సొంతగడ్డపై ఆరెంజ్ ఆర్మీ అద్భుత విజయం నమోదు చేసింది. ఆల్?రౌండ్? షోతో ప్రత్యర్థి రాజస్థాన్?ను 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 216 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అయితే సన్?రైజర్స్? సూపర్ విక్టరీ ఘనత ప్రఫుల్, సాకిబ్?కే దక్కుతుంది. ఐపీఎల్? కెరీర్?లో ఆడుతున్న తొలి మ్యాచ్?లోనే ఈ రేంజ్? ప్రదర్శన చేసిన ప్రఫుల్, సాకిబ్ అసలు ఎవరు అని ఫ్యాన్స్? నెట్టింట వెతుకుతున్నారు. 24 ఏళ్ల ప్రఫుల్ మహారాష్ట్రకు చెందిన బౌలర్. అతడు తన అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టి ఐపీఎల్?లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రఫుల్ హింగ్ ముఖ్యంగా ఫుల్ ఫామ్?లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో సహా ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్?ను పెలియన్ చేర్చి, 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మూడు వికెట్లు పడగొట్టింది మాత్రం ప్రఫులే. సాకిబ్ హుస్సేన్ బిహార్?కు చెందిన క్రికెటర్. గతేడాది జరిగిన మినీవేలంలో అతడిని సన్?రైజర్స్ రూ.30 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. 2024లో కేకేఆర్ సాకిబ్?ను కొనుగోలు చేసినా బరిలో దింపలేదు. దీంతో సాకిబ్ సత్తా చాటుకోవడానికి ఇన్నేళ్లు పట్టింది. గతేడాది జరిగిన డొమెస్టిక్? లీగుల్లో సాకిబ్ బుల్లెట్ లాంటి బంతులు సంధించి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. దీంతో సన్?రైజర్స్ మేనేజ్?మెంట్ దృష్టిలో పడ్డాడు. ఇక ఐదో మ్యాచ్?లో అవకాశం దక్కించుకున్న అతడు ఈ ఛాన్స్?ను రెండు చేతులా అందింపుచ్చుకున్నాడు. అతడి టాలెంట్? ప్రపంచానికి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఇద్దరి పేర్లు క్రీడావర్గాల్లో హాట్ టాపిక్?గా మారిపోయాయి.





# బుమ్రాకు రవిచంద్రన్ అశ్విన్ మద్దతు

ముంబై ఇండియన్స్ ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. గత ఐదు ఐపీఎల్ ఇన్నింగ్స్‌ల్లో అతడు ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ఈ వికెట్ల కరువు రెండు సీజన్ల పాటు కొనసాగుతోంది. ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్‌తో పాటు, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్ లేకుండానే వెనుదిరిగాడు. అయితే, ఈ గణంకాలపై టీమ్ ఇండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరంగా స్పందించాడు. బుమ్రాను విమర్శించడం సరికాదని, ఆయన విలువ.. వికెట్లలో కాకుండా పరుగుల నియంత్రణలో ఉందని స్పష్టం చేశాడు.తాజా గణాంకాల ప్రకారం, బుమ్రా ఏకంగా 122 బంతుల నుండి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇదే అత్యంత సుదీర్ఘమైన వికెట్ లేని సమయం. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్లు దక్కించుకోలేకపోయాడు. తాజాగా ఆదివారం వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లోనూ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి వికెట్ లేకుండానే ఇన్నింగ్స్ ముగించాడు.

# రాజస్థాన్‌పై వ్యూహం బాగా పనిచేసింది

సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్‌సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. “కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది” అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశాడు.



# జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హే తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

## అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జి5




టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం.త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?




జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.




## హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.




## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656